క్లుప్తంగా

మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సాయం


సునీల్‌కుమార్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న మాచాని సోమనాథ్

నందవరం : మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామానికి చెందిన ఎం.సునీల్‌కుమార్ అనంతపురంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. అతనికి మాచాని సోమనాథ్ బుధవారం మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్టు ద్వారా రూ.30 వేలు చెక్కు అందించారు. ఆయన మాట్లాడుతూ.. సునీల్‌కుమార్ ఎంబీబీఎస్ చదవడానికి కష్టపడుతున్నాడని, తన వంతు సాయం కింద రూ.30 వేలు ఆర్థిక సాయం అందించామన్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసి పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని కోరారు.

నాణ్యమైన విద్యనందించాలి


ఎస్టీయూ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మండల విద్యాధికారులు

ఆదోని సెంట్రల్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మండల విద్యాధికారులు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు సూచించారు. బుధవారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఆదోని, కౌతాళం మండల నాయకులతో కలసి ఎస్టీయూ క్యాలెండర్లు, జీవో పుస్తకం, జంతి క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యత యుతంగా పనిచేసి మంచి ఫలితాలను సాధించే విధంగా కృషి చేయాలన్నారు. నూతనమైన సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు మహాదేవప్ప, గోపాల్, సుంకన్న, ఈరన్నగౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణపాయస్థితిలో ఉన్నవారిని ఆదుకోవాలి


రక్తదానం చేస్తున్న వెంకట రమణ

ఆదోని సెంట్రల్: రక్తం అవసరమై ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఫొటోగ్రాఫర్ వెంకటరమణ తెలిపారు. రక్తం అవసరమైన వారు సంప్రదిస్తే జానీ యూత్ ఆధ్వర్యంలో రక్తం అందించేందుకు యూత్ సభ్యులు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఏబీ పాసిటీవ్ గ్రూపు రక్తాన్ని గోపి బ్లడ్ బ్యాంకుకు బుధవారం దానం చేశారు. ఇప్పటి వరకు చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు 16 సార్లు , జానీ యూత్ కింద అయా ప్రమాదాల్లో రక్తం కోల్పోయిన వారిని ఆదుకోవడానికి అయా బ్లడ్ బ్యాంకులకు 64 సార్లు రక్తం దానం చేసినట్లు వెల్లడించారు. వివిధ సందర్భాల్లో ఇప్పటి వరకు మొత్తం 83 సార్లు రక్తం దానం చేసినట్లు వెల్లడించారు.

సుంకులమ్మ విగ్రహ ఊరేగింపు


అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

కోసిగి: మండల కేంద్రంలో గ్రామ దేవత సుంకులమ్మ దేవి నూతన విగ్రహ ఊరేగింపు బుధవారం ఘనంగా నిర్వహించారు. కోసిగిలోని బాలుర ఉన్నత పాఠశాల వెనుక నీళ్ల ట్యాంక్ వద్ద ఉన్న ఆలయంలో శ్యాంసుందర్ రాజు దొర ఆధ్వర్యంలో అమ్మవారి నూతన విగ్రహాన్ని తయారు చేయించారు. ఆ విగ్రహాన్ని మేళతాళాలు డప్పువాయిద్యాలతో పురవీధుల గుండా ర్యాలీగా ఆలయం వద్దకు చేరుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో రెండు రోజుల పాటు వేదపండితులతో వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలిపారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సన్మార్గంలో నడవాలి


పెద్దకడబూరు ఆర్సీఎం చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెద్దకడబూరు : ప్రతి ఒక్కరూ పాపపు జీవితాన్ని వదలి సన్మార్గంలో నడవాలని సీఎస్ఐ చర్చి పాస్టర్ ముత్తు మనోహర్‌బాబు, ఆర్సీఎం చర్చి ఫాదర్ రెవరెండ్ సంజీవరావు అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో బాగంగా స్థానిక సీఎస్ఐ, ఆర్సీఎం చర్చ్‌లలో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎంపీపీ శ్రీవిద్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు రామలింగారెడ్డి, దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, మార్కెట్‌యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ముక్కరన్న ప్రార్థనలలో పాల్గొన్నారు.


కౌతాళం చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న పాస్టర్ ఇమ్మానియేల్


ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు


గోనెగండ్ల ఎంపీపీ నసురుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీడీఓ మణి మంజరి


కోసిగి ఎంపీపీ ఈరన్నను శాలువా పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు

నూతన సంవత్సరం.. ఆనందోత్సాహం

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- రాజకీయ నేతల ఇళ్ల వద్ద పార్టీ శ్రేణుల సందడి
- బొకేలు, పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు


ఎమ్మెల్సీ మధుసూదన్‌ను సన్మానిస్తున్న పురపాలక కౌన్సిలర్లు,


వైఎస్సార్‌సీపీ నాయకుడు బుట్టా శివనీలకంఠకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న పార్టీ నాయకులు

అంబరాన్నంటిన సంబరాలు..

ఎమ్మిగనూరుటౌన్: నూతన సంవత్సర సంబరాలు బుధవారం పట్టణంలో అంబరాన్నంటాయి. పిల్లా, పెద్ద లేకుండా ఉల్లాసంగా గడిపారు. అర్ధరాత్రి నుంచే ఒకరికొకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టారేణుక భర్త ,పార్టీ నాయకుడు బుట్టా శివనీలకంఠను పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వీరశైవలింగాయత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రుద్రగౌడ్‌ను పార్టీ శ్రేణులు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే నివాసంలో

పట్టణంలోఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డిని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు,పలు ప్రభుత్వ శాఖల అధికారులు కలిసి పూలబొకెలు, పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

లక్ష్యాల సాధనకు ముందుకు సాగుదాం

ఆదోని సెంట్రల్: కొత్త సంవత్సరంలో నూతన లక్ష్యాలను సాధించడానికి ముందుకు సాగుదామని, ప్రజలకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని ఎమ్మెల్సీ మధుసూదన్ పిలుపునిచ్చారు. పురపాలక వైస్ చైర్మన్ నరసింహులుతో పాటు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు ఎమ్మెల్సీని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో విలసిల్లాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో నూతన లక్ష్యాలను సాధించడానికి ముందుకు సాగుదామన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రకాంత్ రెడ్డిని కలసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పురపాలక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకోట గ్రామంలో నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన నివాసంలో వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పెద్ద ఎత్తున పూల బొకేలు, పూలమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

నందవరం : మండలంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం మండల పరిధిలోని ముగతి గ్రామంలో ఎమ్మిగనూరు నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ విరుపాక్షిరెడ్డికి వివిధ గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు, బొకెలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డికి కనకవీడు గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు, పుష్పాగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. హాలహర్వి గ్రామంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు గడ్డం నారాయణరెడ్డికి, గ్రామ మాజీ సర్పంచ్ రామకోటేశ్వరరెడ్డికి గ్రామ సర్పంచ్ మునెమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాచాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమలగూడూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి గ్రామస్తులు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బైటిగేరి శివన్న, లక్ష్మీదేవి, కిష్టప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరాముడు, చిన్న ఈరన్న, సకరప్ప, పురుషోత్తం రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శివ, నరసింహులు, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో యువత ఉత్సాహం

గోనెగండ్ల : మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2025కు ఆహ్వానం పలికారు. ఆ సమయంలో యువత కేరింతలు కొడుతూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఇళ్లలో కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు, అంటూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర వేడుకలను వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీపీ టి.నసురుద్దీన్, మాజీ కోఆప్షన్‌మెంబర్ బందెనవాజ్, మాజీ సర్పంచ్ నాగేష్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులతో పార్టీ కార్యాలయంలో ఎంపీడీఓ మణి మంజరి, ఆయా శాఖల అధికారులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే మండలం నుంచి ఆయా గ్రామాల ప్రజలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, తండోపతండాలుగా తరలివచ్చి వారికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్ పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఒకరిని ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మణి మంజరి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో వేడుకలు జరుపుకున్నారు.

ప్రత్యేక ప్రార్థనలు

కౌతాళం: మండలంలో నూతన సంవత్సరపు సంబరాలు బుధవారం వైభవంగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి 12గంటల తర్వాత మండల కేంద్రమైన కౌతాళంలో విద్యార్థులు, యువకులు, పిల్లలు టపాకాయాలు పేల్చి నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామంలోని ప్రధాన కూడళ్లలో కేక్‌లను కట్ చేసి ఒకరికొకరు పంచుకుంటు ఈసంవత్సరం అందిరికి శుభాలు కలగాలని సంబరాలు జరుపుకున్నారు. బుధవారం ఉదయం ప్రతిభ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి, కరస్పాండెంట్ దూద్‌బాషా ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కౌతాళంలోని సీఎస్ఐ చర్చిలో పాస్టర్ ఇమ్మానియల్, ఉరుకుందలో ఆనందకుమార్‌లు వివిధ గ్రామాల చర్చిల పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉరుకుందలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఈరన్నస్వామి దేవాలయంలో కొత్త సంవత్సరం సందర్భంగా భక్తుల రద్దీ కొనసాగినది.

కోసిగి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి చిన్నారులు, యువకులు, పెద్దలు కేక్‌లు కట్ సంబరాలు జరుపుకున్నారు. మహిళలు ఇంటి ఆవరణలో రంగు రంగులతో ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. బుధవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్నను ఎంపీడీఓ పి. వెంకటేశ్వర్లు, సిబ్బంది కలిసి శాలువా, పూలమాలలు వేసి శుభకాంక్షలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పలువురు నాయకులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. అలాగే వివిధ గ్రామాల్లో కొత్త సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకున్నారు.

జగనన్నపై అభిమానం

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని మాసుమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజనేయులు నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా బుధవారం కేక్‌పై మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, తన ఫొటో వేయించుకొని అభిమానాన్ని చాటుకున్నారు. వేడుకల్లో గ్రామ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




చిరు దివ్వెలు పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబదహాళ్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడిగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న రచించిన 61వ పుస్తకం చిరు దివ్వెలు ఆవిష్కరణ హైదరాబాద్‌లోని తాజ్ హోటల్‌లో బుధవారం ఘనంగా జరిగింది. వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ హైదరాబాద్ వారి 2025 ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం, పుస్తకావిష్కరణ మహోత్సవం కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్, విశ్రాంతి భూగర్భగనుల శాఖ అధికారి డాక్టర్ వీడీ రాజగోపాల్, కళాపోషకులు విశ్రాంతి అటవీశాఖ అధికారి ఏఎల్ కృష్ణారెడ్డి, కళారత్న డాక్టర్ కృష్ణా తదితర ప్రముఖుల చేతుల మీదుగా పుస్తకావిష్కరణ గావించబడింది. 6 వసంతాల కాల వ్యవధిలో 61పుస్తకాలు రచించి పలుచోట్ల వాటిని అవిష్కరించిన గద్వాల సోమన్న కృషిని ప్రశంసిస్తూ సత్కరించారు. కార్యక్రమంలో గాయకుడు డాక్టర్ అరవా రవీంద్రబాబు, డప్పు కళాకారుడు కేశవయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బైక్‌కు నిప్పు


కాలిపోయిన బైక్‌తో బాధితుడు నరసింహులు

కోసిగి: మండల కేంద్రం కోసిగిలోని తమ్మినిగేని వీదిలో నివాసం ఉంటున్న టి.నరసింహులు అనే వ్యక్తికి చెందిన బజాజ్ స్టార్ సిటీ బైక్ (ఏపీ21 సీసీ6052)కు బుధవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు న్యూఇయర్ వేడుకల్లో రాత్రి 2 గంటల వరకు ఉండి ఇంటికి వెళ్లాడు. ఇంటికి వెళ్లాలంటే మెట్ల మార్గం ఉండడంతో బైక్‌ను కాళికదేవి ఆలయం సమీపంలో వదిలేసి వెళ్లిపోయాడు. తెల్లవారుజామున 4గంటలకు గుర్తు తెలియని వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్లు స్థానికులు సమాచారం అందించారు. వచ్చి చూసే సరికి బైక్ అంత పూర్తి కాలిపోయింది. నరసింహులు వలస వెళ్లి కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. అతనికి ఎవరితో వ్యక్తిగత కక్షలు లేవని స్థానికులు తెలిపారు. విషయంపై బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

శ్రీమఠంలో కన్నడ సినీ నటుడు జగ్గేష్




పీఠాధిపతి ఆశీర్వాదం తీసుకుంటున్న నటుడు జగ్గేష్, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ దంపతులు

మంత్రాలయం: నూతన సంవత్సరం సందర్భంగా కన్నడ సినీ నటుడు జగ్గేష్, జోగుళాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ వేర్వేరుగా మంత్రాలయం వచ్చారు. బుధవారం శ్రీమఠానికి చేరుకుని ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని అర్చన సహిత హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. వారిని పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఫల, పూల మంత్రాంక్షితలు, రాఘవేంద్ర స్వామి జ్ఞాపికను అందజేసి ఆశీర్వదించారు. నటుడు జగ్గేష్‌తో సెల్ఫీలు దిగేందుకు భక్తులు ఆసక్తి చూపారు.

భక్తిశ్రద్ధలతో రామలింగేశ్వరస్వామి ఆరాధనోత్సవం


కలశాలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

హాలహర్వి: మండలంలోని నిట్రవట్టి గ్రామంలో బుధవారం శరణం శ్రీ రామలింగేశ్వర 86వ ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. మొదట గంగపూజ, నందికోలు సేవ, ఎద్దుల ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి రుద్రమునిస్వామి, శాంతికుమార్ స్వామి, జె.హొసళ్లి పట్టదా శంభులింగస్వామి, నాగలింగమయ్యస్వామి, శివకుమార్‌స్వామి, గంగాధర స్వామి, ప్రభులింగయ్య పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

సమాజ చైతన్య సాధనాలు నాటకాలు

- ఘనంగా ప్రారంభమైన సాంఘిక నాటకోత్సవాలు


మాట్లాడుతున్న డీఈవో శామ్యూల్ పాల్

కర్నూలు కల్చరల్: సమాజ చైతన్య సాధనాలు నాటకాలని జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్ అన్నారు. హైదరాబాద్ మహతి క్రియేషన్స్, టీజీవీ కళాక్షేత్రం సంయుక్త నిర్వహణలో మూడు రోజుల పాటు జరిగే సాంఘిక నాటకోత్సవాలు బుధవారం సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ సాంఘిక నాటకాలు ప్రస్తుతం సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను చూపిస్తాయన్నారు. టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సినీ నటులు సుబ్బరాయ శర్మ, గోపరాజు రమణ, రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య మాట్లాడారు. అనంతరం కళా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి సన్మానంలో భాగంగా మొదటి రోజు నంది అవార్డు గ్రహీత పత్తి ఓబులయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం హైదరాబాద్ గోవాడ క్రియేషన్స్ వారి మూల్యం, గుంటూరు కొలకలూరు సాయి ఆర్ట్స్ వారి జనరల్ బోగీల నాటికల ప్రదర్శన అలరించింది. ఆలోచించేలా కథా ఇతివృత్తాలు, కళాకారుల నటన ప్రేక్షకులను మంత్ర ముగ్దుల్ని చేసింది. కార్యక్రమంలో కళాక్షేత్రం సభ్యులు ఇనాయతుల్లా, ఈశ్వరయ్య, యాగంటీశ్వరయ్య, శ్రీనివాసరెడ్డి, సంగా ఆంజనేయులు, రాముడు తదితరులు పాల్గొన్నారు.


మూల్యం నాటికలో అలరించిన సన్నివేశం

డీటీఎఫ్ ఆధ్వర్యంలో 11న ధర్నా

కర్నూలు సిటీ: విద్యా రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 11న విజయవాడలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప తెలిపారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన, ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం ఏసేపు మాట్లాడారు. జీఓ ఎం.ఎస్ నంబరు 117ను రద్దు చేయాలని, అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్స్‌గా, సీనియర్ గ్రేడ్-2 హెచ్‌ఎంలకు డిప్యూటీ డీఈఓలు పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రోషన్న, ముద్దరంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మస్తానయ్య ఉరుసు

తుగ్గలి : మండల పరిధిలోని జీ.ఎర్రగుడి గ్రామంలో వెలసిన మస్తానయ్య ఉరుసు ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. గురువారం గంధం, శుక్రవారం ఉరుసు నిర్వహిస్తున్నట్లు దర్గా నిర్వాహకులు తెలిపారు.

కార్యకర్తలు ధైర్యంగా ఉండండి


ఎంపీపీ శ్రీవిద్యను, వైఎస్సార్ సీపీ నాయకులను సన్మానించి శుభకాంక్షలు తెలుపుతున్న ఆ పార్టీ నాయకులు

పెద్దకడబూరు : మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు ధైర్యంగాఉండాలని ఆ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి సూచించారు. 2025 ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు బుధవారం ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జయరాముడు, సిబ్బంది, వివిధ మండల స్థాయి అధికారులు మండల వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వరిని వారివారి స్వగృహాలలో కలుసుకొని శుభకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మండల నాయకులను కలసి పూలమాలలతో సత్కరించి కేక్‌లను కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ గడిచిన ఏడు నెలల్లోనే ప్రభుత్వం పనితీరుకు రాష్ట్ర ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. ఇచ్చిన హామీల మాట అటుంచితే రాష్ట్రంలో రైతులు, కూలీల పరిస్థితి ఆత్మహత్యలే శరణ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి టీడీపీకి గట్టిగా బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురుచుస్తున్నారన్నారు.

విద్యా పరిరక్షణకు కృషి చేయాలి


యూటీఎఫ్ క్యాలెండర్లను అవిష్కరిస్తున్న ఉప విద్యాధికారి వెంకటరణారెడ్డి

ఆదోని సెంట్రల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా పరిరక్షణకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఉప విద్యాధికారి వెంకటరమణారెడ్డి సూచించారు. విద్యాశాఖాధికారి కార్యాలయంలో యూటీఎఫ్ నాయకులు ఉప విద్యాధికారి వెంకటరమణారెడ్డి, మండల విద్యాధికారులు రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాసులు చేతుల మీదుగా క్యాలెండర్లు, డైరీలను అవిష్కరించారు. వారు మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు క్రమశిక్షణా రహితంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఇది సమాజ పతనానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే విద్యార్థులకు నైతిక విలువలను పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షుడు జీవిత, జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప, నాయకులు శ్రీనివాసులు, రామాంజినేయులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీజీ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ 2025వ సంవత్సరపు డైరీని బుధవారం ఏటీఓ వెంకటరమణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రత్నం, ఏపీటీజీ జోన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు నాయకులు మల్లికార్జునప్ప, చంద్రశేఖర్, కేశవయ్య, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

రంగనాథుడికి పల్లకీ సేవ

మద్దికెర : మండలంలోని పెరవలి గ్రామంలో వెలసిన రంగనాథస్వామి దేవాలయంలో ధనుర్మాస పూజల్లో భాగంగా బుధవారం స్వామి వారికి పల్లకోత్సవం నిర్వహించారు. మూలవిరాట్ రంగనాథస్వామి, శ్రీదేవి, భూదేవిలకు ఉదయం బిందెసేవ, అభిషేకం, అష్టోత్తరనామార్చన చేసి ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు పల్లకీలో అలయ ప్రదక్షిణ చేయించారు.